

# విప్లవకార్మిక నాయకుడు కా॥పూర్ణచంద్రరావుకు అరుణారుణ జోహార్లు

**పార్టీ** శ్రేణులందరు బాబాయ్ అంటూ ఆత్మీయంగా పిలుచుకునే కామ్రేడ్ తమ్మాబత్తుని పూర్ణచంద్రరావు (80సం॥లు) కోవిడ్ కారణంగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 26-10-20న మరణించారు. కామ్రేడ్ పూర్ణ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీకాలం నుంచి సంఘం పరిచయంలో వుంటూ, కార్యకర్త స్థాయినుండి విజయవాడ నగరపార్టీ బాధ్యుడిగా కృష్ణాజిల్లా పార్టీ నాయకునిగా ఎదిగారు. ఏఐఎఫ్‌టియు(న్యూ) నాయకునిగా దీర్ఘకాలం పనిచేశారు. తరగతి గది చదువులు చదవకపోయినా, కామ్రేడ్ పూర్ణ వర్గ రాజకీయాలను అవగాహన చేసుకొని ఆచరించారు. ఎర్రజెండా పట్ల అచంచల విశ్వాసంతో దాదాపు 65 సం॥లు ఆయన సాగించిన కృషి ఎంతో విలువైనది; స్ఫూర్తిదాయకమైనది.

కామ్రేడ్ పూర్ణ విజయవాడ నగరంలో ఆనాడు పార్టీ ఆధ్వర్యాన పేదల కాలనీల నిర్మాణం సందర్భంగా రౌడీగూండాల దాడులనెదుర్కోవటంలో కా॥కోటయ్యగారి నాయకత్వంలో మిలిటెంట్‌గా నిలిచారు. స్థానిక కార్మికుల ఆందోళనల్లో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో పలుమార్లు దాడులను, పోలీసు నిర్బంధాన్ని, తీవ్రచిత్రహింసలను ఎదుర్కొన్నారు. విజయవాడలో పార్టీ నిర్వహించిన రాష్ట్రస్థాయి సభలు, సమావేశాల్ని విజయవంతంచేయటంలో చురుకైన పాత్ర నిర్వహించారు. ఎర్రజెండా ముద్దుబిడ్డ కా॥పూర్ణబాబాయ్‌కి విప్లవజోహార్లు అర్పిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.

**ఎస్.ఝాన్సి**
**రాష్ట్రకమిటి, సిపిఐ(ఎం.ఎల్)**

ooo